# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 40 | బుధవారం, 07 జనవరి 2026 | పేజీలు : 05






## రేవంత్ రెడ్డి.. రాహుల్ గాంధీ..
# హౌలాగాళ్లు!
## కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ ఫైర్

తెలంగాణ అసెంబ్లీ నడుస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ గౌరవ సభ కాదని.. కౌరవ సభ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభ బూతుల సభగా మారిందని మండిపడ్డారు. మంగళవారం జనగామలో పర్యటించిన కేటీఆర్.. రాహుల్ గాంధీ లీడర్ కాదని.. రీడర్ అని ఎద్దేవా చేశారు. వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను మరిచిన రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డి.. ఈ ఇద్దరూ హౌలాగాళ్లు.. ముందు వీరిని ఉరితీయాలని కేటీఆర్ తీవ్ర విమర్శించారు. పార్టీ కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. 'కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని.. అలుగుడు గులుగుడు ఉంటది.. సర్దుకుపోవాలన్నారు.. లేదంటే.. కాంగ్రెస్ వాళ్లకు సందు దొరుకుతది..' అని వ్యాఖ్యానించారు. - మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

2 లో



3 లో

## మెరుగైన వైద్య సేవలు
# అందించాలి

- జనగామ జీజీహెచ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

వివిధ రకాల రోగాలతో ఇబ్బంది పడుతూ వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకుమెరుగైన వైద్యం అందించి, వారి మన్ననలు పొందాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్య అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు.

- మన చౌరాస్తా, జనగామ








# రేవంత్ రెడ్డి.. రాహుల్ గాంధీ..
# హౌలాగాళ్లు!

- తెలంగాణ తెచ్చిన మొగోడు కేసీఆర్
- కేసీఆర్‌ను కాదు.. రాహుల్‌ను ఉరితీయాలి
- అది గౌరవ సభ కాదు.. కౌరవ సభ
- జనగామలో మండిపడిన కేటీఆర్

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

తెలంగాణ అసెంబ్లీ నడుస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ గౌరవ సభ కాదని.. కౌరవ సభ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభ బూతుల సభగా మారిందని మండిపడ్డారు. మంగళవారం జనగామలో పర్యటించిన కేటీఆర్.. రాహుల్ గాంధీ లీడర్ కాదని.. రీడర్ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. వరంగల్లో రైతులకు ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను మరిచిన రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డి ఆ ఇద్దరూ హౌలాగాళ్లు.. ముందు వీరిని ఉరితీయాలని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. 'కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని.. అలుగుడు గులుగుడు ఉంటది.. సర్దుకుపోవాలన్నారు.. లేదంటే.. కాంగ్రెస్ వాళ్లకు సందు దొరుకుతది..' అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నిస్సిగ్గుగా ఇచ్చిన హామీలన్నింటిన్ని మర్చిపోయారని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ను ఉరి తీయాలని రేవంత్ రెడ్డి అన్న కామెంట్స్ని ప్రస్తావించిన కేటీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణను తెచ్చినందుకు కేసీఆర్ను ఉరి తీయాలా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రైతుల అవస్థలను కూడా కేటీఆర్ ప్రస్తావించారు. యాప్లో యూరియా దొరకక రైతులు అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.

## రేవంత్ రెడ్డి.. కేసీఆర్ చెప్ప ధూళికి కూడా సరితూగడు..

సీఎం రేవంత్రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్



అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితెనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్రెడ్డి.. మూడేళ్లు టైమ్పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్ధాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు. 'కేసీఆర్ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ గరమైయ్యారు. 'నువ్వేంది కేసీఆర్ను మొలకెత్తనియ్యక పోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. 'కేసీఆర్ హయాంలో రైతులకు సరిపడా ఎరువులు అందాయని, ఎరువుల దుకాణాల ముందు రైతులు లైన్లలో నిలబడాల్సిన అసవరం రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల సమస్యలు తెలుసని, ఆయన రేవంత్రెడ్డిలా రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జనగామా జిల్లాలో మంగళవారం పర్యటించారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖద్వారమైన పెంబర్తి వద్ద కేటీఆర్కు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. భారీ బైక్ ర్యాలీతో ప్రజలకు అభివాదం చేస్తూ కేటీఆర్ ముందుకు సాగారు. కేటీఆర్ రాకతో జనగామ పట్టణం గులాబీ మయంగా మారిపోయింది.



# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సందర్శించిన కలెక్టర్



**జనగామ, మన చౌరాస్తా :** వివిధ రకాల రోగాలతో ఇబ్బంది పడుతూ వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకుమెరుగైన వైద్యం అందించి, వారి మన్ననలు పొందాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్య అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు. ఆసుపత్రిలోని ల్యాబ్లను, సీటి స్కానింగ్ గదిని, ప్రత్యేక వైకల్య గుర్తింపు, కార్డు (UDID) కేంద్రం, ప్రత్యేక సామర్థ్యాల మూల్యాంకన కేంద్రం, డయాలసిస్ యూనిట్, జనరల్ వార్డును కలియ తిరిగారు. అలాగే ఆసుపత్రిలో పైఅంతస్తులో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనుల కలెక్టర్ చెక్ చేశారు. కలెక్టర్ స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డీఎంఈ డా.వి.రాజలింగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.మల్లిఖార్జునరావు, ఆర్ఎంఓ డా.లక్ష్మీ నారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.



# అంజన్నకు వైభవంగా అభిషేకం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలోని గద్దల బండ హనుమత్ పురిలో ఉన్న ప్రసిద్ధ పంచముఖి ఆంజనేయుని క్షేత్రంలో మంగళవారం 1100 కిలోల పెరుగుతో మహా తథి అభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తొగుట పీఠాధిపతి మాధవ నంద సరస్వతి చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ధార్మిక కార్యక్రమాలకు 4,000 మందికి పైగా భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సభను ఉద్దేశించి మాధవ నంద సరస్వతి మాట్లాడుతూ, ప్రతి మనిషి సహనాన్ని కోల్పోతే సమస్యలు పుట్టుకొస్తాయని, కష్టం వచ్చినప్పుడే దేవుణ్ణి గుర్తు చేయడం కాకుండా ప్రతి రోజు, ప్రతి పనిలో దైవ మార్గదర్శకత్వాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. జీవితంలోని ప్రతి చర్యలో దైవం చెప్పిన విధానాలను పాటిస్తే సమాజంలో మంచి వ్యక్తిత్వం అలవడుతుందని ఆయన సూచించారు. భారతదేశంలో జన్మించడం మన అదృష్టమని, వేల ఏళ్లుగా వస్తున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



ప్రతి ఏటా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు కాసం రమేష్ నేతృత్వంలోని కమిటీ సభ్యులు, దాతలు, భక్తులను ఈ సందర్భంగా ఆయన ఆశీర్వదించారు. అనంతరం భక్తులకు 4,000 మందికి మహా అన్నదానం నిర్వహించడంతో పాటు, 1100 కిలోల పెరుగును ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన భక్తులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**దూల్మిట్ట, మన చౌరాస్తా :** దూల్మిట్ట గ్రామంలోక మృతి చెందిన ఓ మిత్రుడి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులంతా చేయూత నందించారు. గ్రామానికి చెందిన రామ్మోహన్ ఇటీవల మరణించగా చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ.50 వేల సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ సుందరగిరి రామ్మోహన్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో కృష్ణ, పరశురాములు, మహేందర్ రెడ్డి, రాజేందర్, యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.







# పోరాడే వారికి మద్దతు ఇవ్వండి

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీలో ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థులకు మద్దతు తెలపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ అన్నారు. స్థానిక పట్టణ కార్యాలయంలో మంగళవారం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ల కళ్యాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అబ్బాస్ తోపాటు జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి పాల్గొని మాట్లాడారు. జనగామ పట్టణంలో ప్రజా సమస్యల పైన పోరాడే ఎర్రజెండా ముద్దు బిడ్డలను కౌన్సిలర్లుగా గెలిపించాలని అన్నారు. పేదవాడు ఇక్కడ ఉంటే కార్మికులు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్రజెండా నిలబడుతుంది, ఇందిరమ్మ ఇండ్ల కోసం పెన్షన్ల కోసం రేషన్ కార్డుల కోసం పోరాటం చేస్తుంది, యువతకు జనగామ పట్టణంలో ఉపాధి లేక ఫ్యాక్టరీలు లేక హైదరాబాద్‌కు వందల మంది యువకులు పనికి పోతూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఇండస్ట్రియల్ ఏర్పాటు చేయాలి, అప్లై చేసుకున్న నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి, కొత్త పెన్షన్ కూడా ఇవ్వడం లేదు, పట్టణంను అభివృద్ధి పథంలో సాగాలంటే సీపీఎం నేను పెట్టిన నాయకులను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రి అహల్య, బొట్ల శేఖర్, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, బొట్ల శ్రావణ్, కళ్యాణం లింగం, పాము శ్రీకాంత్, పగిలిపల్లి బాలమణి, పంతం సాయి తదితరులు పాల్గొన్నారు.





# ఎఫ్‌డబ్ల్యూఎఫ్ పథకం అభినందనీయం

**జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా**

**జనగామ, మన చౌరాస్తా :** ఉపాధ్యాయ , విద్యా రంగ సమస్యలను పరిష్కరించడంలో టీఎస్ యూటీఎఫ్ ముందుందని, అనుకోకుండా మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించే ఎఫ్డబ్ల్యూఎఫ్ పథకం గొప్పగా ఉందని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో TSUTF నూతన సంవత్సర డైరీ , క్యాలెండర్ , GO లతో కూడిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయనతో పాటు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సైతం తన చాంబర్లో క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీపీ రాజా మహేంద్ర నాయక్ ,TSUTF జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, మదూరి వెంకటేష్ , కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, మండలాల బాధ్యులు లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్, ఉప్పలయ్య, మర్రెడ్డి , రవీందర్, భాస్కర్, నాగరాజు, మోహన్ రావు, మహేష్, నవీన్ , శ్రీనివాస్, కృష్ణ మోహన్, మొహమ్మద్ ఇమాం అలీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు






# నాగపురి నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

**చేర్యాల, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల మండలం నాగపూరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు 150 మందికి పైగా కార్యకర్తలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ "నాగపురి గ్రామాన్ని నేను ఎప్పుడూ నా స్వగ్రామంలా భావిస్తాను. గ్రామ అభివృద్ధి నా బాధ్యతగా తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్ సబ్‌స్టేషన్, పాఠశాల భవనాలు, వాటర్ ప్లాంట్లు, గోదావరి జలాలు, సీసీ రోడ్లు, నల్లపోచమ్మ దేవాలయ భవనం, కడ వేర్గ్ బ్రిడ్జి వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టాను. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాం" అని భరోసా ఇచ్చారు. అలాగే గత పాలకులు తెలంగాణను అభివృద్ధి రాష్ట్రం నుంచి పేదరిక రాష్ట్రంగా మార్చారని, ప్రజల సొమ్మును దోచుకొని తమ కుటుంబాలు మాత్రం వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు ఈ వాస్తవాలను గమనించి ఇటీవల జరిగిన గ్రామస్థాయి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని, రానున్న మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, జనగామ ప్రాంతంలో బీఆర్ఎస్ రాజకీయాలకు శాశ్వత ముగింపు పలకాలని ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజె మల్లేశం, మండల అధ్యక్షులు కొమ్ము రవి, మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, నాగపురి గ్రామశాఖ అధ్యక్షులు చెన్నమల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. భీమదేవరపల్లి, ముల్కనూర్, మల్లారం, కొత్తకొండ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 81 మంది విద్యార్థిని, విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మంగళవారం పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2011 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిరంతరంగా పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నామని తెలిపారు. అలాగే విద్యార్థుల్లో విద్యాపై ఆసక్తి పెంపొందించేందుకు గణితం, సైన్స్ అంశాల్లో టాలెంట్ టెస్టులు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహ బహుమతులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొని ట్రస్ట్ సేవలను అభినందించారు.




# జాతీయ రోడ్డు భద్రతపై అవగాహన

**హనుమకొండ, మన చౌరాస్తా :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని స్థానిక హన్మకొండ, నయీంనగర్ లోని షైన్ స్కూల్ లో, హన్మకొండ ట్రాఫిక్ సి.ఐ. సీతారెడ్డి గారి అధ్యక్షతన విద్యార్థినీ, విద్యార్థులకు చక్కని అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా సీత రెడ్డి మాట్లాడుతూ "ప్రతి ఇంటి నుండే మార్పు రావాలని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గివుండాలనీ అన్నారు. రాంగ్ డ్రైవ్ చేయొద్దని, సెల్ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, హెల్మెట్ లేని ప్రయాణాలు అస్సలు చేయొద్దని" సూచించారు. ఆ తర్వాత విద్యార్థినీ, విద్యార్థులందరూ 'ర్యాలీ 'గా స్లోగన్స్' చెబుతూ, పోలీస్ హెడ్ క్వార్టర్స్ దగ్గర మానవహారంగా నిల్చుని ప్రజలందరికి జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల ఛైర్మెన్ మూగల కుమార్ యాదవ్ పాల్గొని తగు సూచనలు చేసారు. షైన్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.కవితారాణి ఉపాధ్యాయులు ర్యాలిలో పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి వంశీ వర్మ (పెద్దపల్లి జిల్లా) మామునూరులోని అద్దె గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నూతన సంవత్సరానికి స్వగ్రామానికి వెళ్లి రెండు రోజుల క్రితమే తిరిగి వచ్చినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.






# కొత్తకొండ జాతరకు భారీ బందోబస్తు

**భీమదేవరపల్లి,మన చౌరాస్తా :** అరవకొండ జిల్లా భీమదేవుడుపల్లి మండలం కొత్తకొండలో ఈ నెల 10 నుండి జరిగే వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కవిత తెలిపారు. మంగళవారం నాడు ఆమె కొత్తకొండ ఆలయాన్ని సందర్శించి వీరభద్రుని దర్శించుకున్నారు. అనంతరం జాతర పరిసర ప్రాంతాలను తిరిగి చూసి బందోబస్తు ఎక్కడ ఏర్పాటు చేయాలో పలు సూచనలు అందించారు. 694 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అధికారులతో ఎంపీడీవో సమావేశం

**దూల్మిట్ట, మన చౌరాస్తా :** ధూల్మిట్ట మండల కార్యాలయంలో ఎంపీడీఓ వీర రాజు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శిలు, ఫిల్డ్ అసిస్టెంట్ లు టెక్నికల్ అసిస్టెంట్సల తో మావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సరీ సంరక్షణ, ప్రతి రోజు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పని కింద 30 మంది కూలీల, ఇంటి పన్నులు వసులు, గ్రామపంచాయతీ రికార్డ్స్ అప్డేట్ చేయుట, గేలుపొందిన అభ్యర్థుల ఎలక్షన్ ఖర్చులు వివరాలు, ప్రజలకు అందించాల్సిన సేవల గురించి పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇచ్చారు. సమావేశంలో ఇంచార్జి ఎంపీవో మాధవ్ జాదవ్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫిల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




wanted
విలేకరులు కావలెను
మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.
manachourasta@gmail.com
8555800812 9676400812
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..
మన చౌరాస్తా
The Complete News way

# భీమదేవరపల్లిలో సంక్రాంతి పోటీలు



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా మంగళవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సామాజిక సందేశాత్మక ఇతివృత్తాలతో మహిళలు రూపొందించిన రంగురంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండల స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ఐదుగురు మహిళలను జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. పోటీల్లో అయ్యప్ప వివో, ముస్తాఫాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల ప్రశాంతి మొదటి బహుమతి సాధించగా, వంగర గ్రామం మదర్ థెరిసా వివోకు చెందిన గిద్దె మానస రెండవ బహుమతి అందుకున్నారు. తృతీయ బహుమతి భీమదేవరపల్లి మండల కేంద్రంలోని సింధు వివో సభ్యురాలు విజయలక్ష్మికి దక్కగా, కన్సోలేషన్ బహుమతులు కొత్తకొండ విగ్నేశ్వర వివోకు చెందిన ప్రత్యూష, గట్ల నర్సింగాపూర్కు చెందిన ఐశ్వర్యలకు లభించాయి. ఈ కార్యక్రమంలో ఏపీఎం వేణు, సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, ఉపసర్పంచ్ ఐలయ్య, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఐకేపీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## యువ కవి సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ లో జరిగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో జనగామ జిల్లాకు చెందిన యువ కవి, సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ ను ఘనంగా సన్మానించారు. గుంటూరు జిల్లా శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన సభలు నిర్వహించారు. తెలుగు సంఘాల సమన్వయ కర్త కొల్లి రమావతి పర్యవేక్షణలో "ప్రతీ నోట తెలుగు మాట" అనే శీర్షికన శ్రీ జాషువా కరుణశ్రీ వేదికపై జరిగిన కవిసమ్మేళనంలో తెలంగాణ నుండి చిలుమోజు సాయికిరణ్ కవితా గానం చేసి ప్రముఖుల ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ మెడల్ శాలువతో సత్కారం చేశారు. యువ కవులు రవి, శ్రీకాంత్, హరీష్, భాను తేజశ్రీ, తేజస్విని పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మద్దూరు, మన చౌరాస్తా :** సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ ఆకస్మికంగా రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించారు. అందులో భాగంగా సాదా బైనామా, రెవెన్యూ సదస్సులు, భూ భారతి ఫైళ్లు తనిఖీ నిర్వాహణ, ప్రభుత్వ భూముల రిజిస్టరు నిర్వహణ, ఎస్ఐఆర్ 2025 పురోగతి ని పరిశీలించారు. ఎన్ఎఫ్బీఎస్ పథకంపై తహసీల్దార్, ఎంపీడీవోలకు పలు సూచనలు ఇచ్చారు.




## ఆలోచింపజేసిన అద్భుతమైన ముగ్గు

- **సమాజానికి సందేశాన్నిచ్చే ముగ్గు వేసిన మానస**


**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** సంస్కృతి, సంరక్షణ, సామాజిక బాధ్యత. భోగి మంటలతో చెడు ఆలోచనలకు స్వస్తి పలకాలి. సంక్రాంతి పర్వదినం కేవలం పంటల పండుగ మాత్రమే కాదు. మన ఆలోచనలు, ప్రవర్తనలను శుద్ధి చేసుకునే సమయం కూడా. భోగి మంటల్లో పాత వస్తువులతో పాటు సమాజాన్ని కలుషితం చేస్తున్న చెడు అలవాట్లు, అమానవీయ చర్యలను కూడా దహనం చేయాల్సిన అవసరం ఉందని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన గిద్దె మానస వేసిన ముగ్గు ఎన్నో సందేశాలకు స్ఫూర్తినిచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రంగవల్లుల పోటీకి ఆదర్శంగా నిలుస్తుందని ఆమెను అభినందిస్తూ మన చౌరాస్తా ప్రత్యేక కథనం అందిస్తుంది.

**చైల్డ్ పోర్న్.. మానవత్వంపై మచ్చ**

చిన్నారులపై జరిగే లైంగిక దోపిడీ, చైల్డ్ పోర్న్ వంటి నేరాలు మానవ సమాజానికి తీరని అవమానం. పిల్లలు దేవుడిచ్చిన వరం. వారి భద్రత, గౌరవం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది. చట్టాలు కఠినంగా ఉన్నప్పటికీ, సమాజం మౌనంగా ఉండటం వల్లే ఇటువంటి నేరాలు పెరుగుతున్నాయి. సంక్రాంతి సందర్భంగా అయినా పిల్లల రక్షణకు ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరం ఉంది.

**అబార్షన్ అంశం..**

అవగాహనతో నిర్ణయాలు అవసరం గర్భస్రావం (అబార్షన్) ఒక సున్నితమైన అంశం.




ఇది మహిళ శారీరక, మానసిక ఆరోగ్యంతో ముడిపడి ఉంటుంది. అవగాహన లేకుండా తీసుకునే నిర్ణయాలు మహిళ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. కుటుంబం, సమాజం మహిళపై ఒత్తిడి కాకుండా, సరైన సమాచారం, వైద్య సలహాలతో ఆమెకు మద్దతుగా నిలవాలి. సంక్రాంతి కుటుంబ పండుగగా, పరస్పర గౌరవాన్ని గుర్తు చేసే సందర్భం కావాలి. మహిళలను కన్నీళ్లు పెట్టివ్వకూడదు: ఇది ధర్మం కాదు. మహిళలను వేధించడం, అవమానించడం, మానసికంగా హింసించడం ఏ సంస్కృతికి కూడా శోభకరం కాదు. తల్లి, చెల్లి, భార్య, కూతురు రూపంలో మహిళ కుటుంబానికి ఆధారం. ఆమె కన్నీళ్లే కుటుంబాన్ని కూల్చివేస్తాయి. నిజమైన సంక్రాంతి ఆనందం మహిళ ముఖంలో చిరునవ్వు ఉంటేనే సాధ్యం. సంక్రాంతి పండుగ సమాజానికి మార్గదర్శకం. సంక్రాంతి మనకు ఇచ్చే సందేశం స్పష్టం. పిల్లలను రక్షించాలి. మహిళలను గౌరవించాలి. అవగాహనతో నిర్ణయాలు తీసుకోవాలి. మానవత్వాన్ని కాపాడాలి. ఈ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి, సమాజంలో మంచి మార్పుకు నాంది పలికితే అదే నిజమైన పండుగ అవుతుంది.

### టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన
# మర్మాముల ఉప సర్పంచ్



**మద్దూరు మన చౌరాస్తా :** మండలంలోని మర్మాముల ఉప సర్పంచ్ బత్తిని సిద్ధులు గౌడ్ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిద్ధులు తమ గ్రామ అభివృద్ధికి సహాయ సహకారం అందించాలని మహేశ్‌కుమార్‌ను కోరారు. కార్యక్రమంలో సిద్దులతో పాటు ఇతర కార్యకర్తలు కూడా ఉన్నారు.



### ఉచిత మెడికల్ క్యాంపును
# సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్, మన చౌరస్తా:** ఈనెల 9వ తేదీన హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సురభి మెడికల్ కళాశాల మిట్టపెల్లి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. మంగళవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో మంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అనారోగ్య సమస్యలతో, దీర్ఘకాలిక వ్యాదులతో బాదపడే వారితో పాటు ప్రతీ ఒక్కరు ఈ ఉచిత శిబిరంలో పాల్గొని పరీక్షలెఉ చేయించుకోవాలన్నారు. పరీక్షలలో ఏదైనా చికిత్స అవసరమైతె అదే సురభి మెడికల్ కళాశాలలో ఆరోగ్య శ్రీ ద్వార ఆపరేషన్లు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. నిర్వహించే హెల్త్ క్యాంపుకు దాదాపు 50 మంది డాక్టర్లు వస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బంక చందు, సింగిల్ విండో మాజీ చైర్మెన్ బొలిశెట్టి శివయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మద్దూరు, మన చౌరాస్తా : నర్సాయపల్లి గ్రామంలో ముస్త్యాల రాజవ్వ అనే మహిళ మృతి చెందింది. సర్పంచ్ శనిగరం సత్య నారాయణ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటి యాదగిరి, ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి, వార్డు సభ్యులు రాగుల బాలనర్సు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**